
సాక్షి
కాకినాడ

ఆదివారం । 22 । అక్టోబర్ । 2023



అన్నదానానికి విరాళం


అయినవిల్లి: విఘ్నేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి ఘట్టమనేని వెంకట భరత్‌కుమార్, జ్యోతి దంపతులు (దువ్వాడ, విశాఖపట్నం) శనివారం రూ. 1,11,116 విరాళం సమర్పించారు.



దసరా వ్యాపారం అదిరింది

దసరా వ్యాపారం అదిరింది.. మూడు పువ్వులు - ఆరు కాయలు అన్నట్టు దుస్తులు, బంగారం, వివిధ గృహోపకరణాలు, ద్విచక్ర వాహనాలు, కార్ల అమ్మకాలు జోరందుకున్నాయి. - IIలో

డెల్టాలకు నీరు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శనివారం యథావిధిగా నీరు విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 4,900, మధ్య డెల్టాకు 2,600, పశ్చిమ డెల్టాకు 7,200 క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు.

న్యూస్‌రీల్

ప్రత్యేక ఆర్థిక మండలి డిప్యూటీ కలెక్టర్ బాధ్యతలు



కలెక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి డిప్యూటీ కలెక్టర్‌గా ఏవీఎస్ సత్యనారాయణమూర్తి

కాకినాడ సిటీ: కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి డిప్యూటీ కలెక్టర్‌గా ఏవీఎస్ సత్యనారాయణమూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాపట్ల జిల్లా డీఆర్వోగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.

కాకినాడ ఆర్డీవోగా కిషోర్



కలెక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడ ఆర్డీవో కిషోర్

కాకినాడ సిటీ: కాకినాడ ఆర్డీవోగా ఈట్ల కిషోర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లాను, జేసీ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.

26న జిల్లాకు వస్తున్న సీఎం జగన్



రూట్ మ్యాప్‌తో సీఎం జగన్ టూర్ వివరాలను మంత్రి వేణుగోపాలకృష్ణకు వివరిస్తున్న జిల్లా కలెక్టరు మాధవీలత

రాజానగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఈనెల 26న జిల్లాకు రానున్నారు. దివాన్‌చెరువులో జరిగే ఒక ప్రైవేట్ కార్యక్రమానికి సీఎం హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జిల్లా కలెక్టరు కె. మాధవీలత, ఎస్పీ పి. జగదీష్, స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజాలు శనివారం ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. వారు ఈ సందర్భంగా, అధికారులకు సూచనలిచ్చారు. దివాన్‌చెరువు పండ్ల మార్కెట్‌కి ఎదురుగా ఉన్న డీబీవీ రాజు లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను వారు చూశారు. రూట్‌మ్యాప్ పాయింటింగ్‌లను పరిశీలించారు. రుడా మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారి ఎస్‌బీవీ రెడ్డి, బీవీవీ మధుసూదనరెడ్డి, పోలీసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మహిషాసురమర్దినిగా బాలాత్రిపురసుందరి దేవి



రత్నగిరిపై దుర్గాదేవిగా దర్శనమిచ్చిన అనంతలక్ష్మీ సత్యవతీదేవి



దుర్గాదేవి అలంకరణలో రత్నగిరిపై వనదుర్గమ్మ

జయ జయహే.. మహిషాసురమర్దిని

సామర్లకోట/అన్నవరం: పంచారామ క్షేత్రం శ్రీబాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వరస్వామి ఆలయంలోని అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ అలంకరణలో అమ్మవారిని దర్శించుకుని భక్తులు తన్మయత్వం చెందారు. ఉదయం నుంచి భక్తులు భారీగా తరలిచ్చారు. ఆలయంలో ఈనెల 15 నుంచి 23 వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రోజుకో అలంకరణతో అమ్మవారు దర్శనమిస్తున్నారు. సప్తమి పూర్వాషాడ నక్షత్రం పురస్కరించుకొని మహిషాసురమర్దినిగా అలంకరించినట్లు ఆలయ అభిషేక పండితులు వేమూరి సోమేశ్వర శర్మ తెలిపారు. రత్నగిరిపై సత్యదేవుని సన్నిధిలో దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకల్లో భాగంగా ఏడోరోజు శనివారం సత్యదేవుని దేవేరి అనంతలక్ష్మీసత్యవతీదేవి, దుర్గామాతలు వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లను దుర్గాదేవిగా అలంకరించి పూజించారు. పులివాహనంపై ఎర్రని పట్టుచీర ధరించి ఒక చేతిలో విల్లు, మరో చేతితో గధ, ఇంకో చేతిలో శూలం, మరో చేతిలో వరమాల ధరించి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పండితులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉప్పు నేలపై తీపి కబురు

- తీర భూమిలో డ్రాగన్ పండ్ల సాగు
- ఫలించిన ఓ రైతు సాహస ప్రయోగం
- పచ్చగడ్డీ మొలవని చోట లాభార్జన

సండే స్పెషల్

పిఠాపురం: మూడేళ్ల క్రితం అక్కడ అడుగు పెడితే అంతా ఇసుక నేల. పంటలకు పనికిరాని ఇసుక. ఎడారిని తలపించేది. సరుగుడు మొక్కలు తప్ప మరేవిధమైన పంట పండే అవకాశం లేని భూమి. కానీ ఇప్పుడు అక్కడ పచ్చదనం పరుచుకుంది. కళ్ల మిరుమిట్లు గొలిపే రంగుల్లో పండ్లు కనిపిస్తున్నాయి. కేరళ, మహారాష్ట్రలలో మాత్రమే పండే ఈ ఫలాలు ఇక్కడ పండుతున్నాయి. కొత్తపల్లి మండలం పొన్నాడ శివారులోని ఈ తీర ప్రాంతం కోనపాపపేట రూ.లక్షల్లో ఫ్రూట్స్ అమ్మకాలకు వేదికగా నిలుస్తోంది. నాగులాపల్లికి చెందిన పెనుమల్లు సమీర్‌రెడ్డి తనకున్న మూడెకరాల తీర ప్రాంత భూమిలో ప్రయోగాత్మకంగా డ్రాగన్ ఫ్రూట్స్ సాగుకు శ్రీకాకం చుట్టారు. కేవలం సేంద్రీయ పద్ధతిలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండ్ల తోటలను సాగు చేసి మంచి లాభాలను అర్జిస్తున్నారు.



ఎరుపు డ్రాగన్ ఫ్రూట్స్



పసుపు డ్రాగన్ ఫ్రూట్స్

నిజంగా సవాలే

అత్యధిక పోషకవిలువలు, ఔషధ గుణాలు కలిగిన పండ్లుగా గుర్తింపు ఉండడంతో వీటికి మార్కెట్‌లో గిరాకీ కూడా ఎక్కువగానే ఉంది. మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్ కేజీ రూ.300 వరకు ఉంది. మూడేళ్ల క్రితం సాగు చేపట్టారు. ప్రస్తుతం పంట చేతికందుతోంది. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సముద్రం దగ్గరగా ఉండడం వల్ల ఉప్పు నీరు వచ్చి సముద్ర ఇసుక మేటలు వేస్తుంది. అలాంటి ఉప్పు ఇసుకలో పంటలు పండించడం సవాల్ లాంటిదే. అయినప్పటికీ సమీర్‌రెడ్డి సేంద్రీయ పద్ధతిలో ఉప్పు ఇసుకలోనూ పండించి శెభాష్ అనిపించుకుంటున్నారు. ఆ ప్రాంతంలో బోరు వేసినా ఉప్పు నీరు పడేది. అయినా పట్టు వీడకుండా ప్రయత్నం కొనసాగించడంతో మంచినీరు పడింది. దీంతో బోరు నీరు ఆధారంగా డ్రిప్ ఇరిగేషనుతో పండ్ల తోటలను పెంచుతున్నారు. ప్రస్తుతం తొలి పంట రావడంతో మార్కెటింగ్ ప్రారంభించారు.



కోనపాపపేట ఇసుక నేలల్లో డ్రాగన్ ఫ్రూట్స్ తోట

ప్రయోగాత్మకంగా ప్రారంభించా



మాది ఇసుక నేల. అంతా ఉప్పుమయం. గతంలో ఇక్కడ సరుగుడు తోటలు వేసే వాళ్లం. ఇలా వదిలేస్తే సరికాదని ఆలోచించాను. కొత్తరకం పంట వేయాలని సంకల్పించాను. ఇసుక నేలలో పండే డ్రాగన్ ఫ్రూట్స్ సాగు ప్రారంభించాను. ఇతర ప్రాంతాల నుంచి తొలుత చాలా ఇబ్బందులు ఎదురైనప్పటికీ సేంద్రీయ ఎరువుల తయారీ ద్వారా ముందు విత్తనాభివృద్ధి చేశాను. ఎకరానికి 500 మొక్కలు నాటాను. రెడ్, ఎల్లో వంటి పది రకాల డ్రాగన్ ఫ్రూట్స్ సాగు చేశాను. సేంద్రీయ ఎరువులతో పాటు నిత్యం నీరు అందేలా డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేశాను. ఆ పద్ధతి ద్వారానే నీటిలో కలిపి సేంద్రీయ ఎరువులను మొక్కల మొదళ్లకు అందేలా జాగ్రత్తలు తీసుకున్నాను. ఉప్పు శాతం ఉన్నా మొక్కలు బలవర్ధకంగా ఎదిగాయి. మొత్తం సాగుకు సుమారు రూ.13 లక్షల వరకు ఖర్చయ్యింది. కాపు ప్రారంభమైంది. ఫ్రూట్స్ కొనడానికి మార్కెట్ నుంచి వ్యాపారులు వస్తున్నారు. ఇక ఏటా పంట చేతికందుతుంది. పెద్దగా పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉండదు. నీరు.. ఎరువులు వేసుకుంటు జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రయోగాత్మకంగా ప్రారంభించినా విజయవంతం కావడం సంతోషం కలిగించింది. అక్టోబర్ నుంచి ఆరు నెలల పాటు వారానికి ఒక సారి కోతకు వస్తుంది. మిగిలిన ఆరు నెలల్లో విత్తనాలను అమ్ముతూ ఆదాయాన్ని పొందవచ్చు.

సమీర్‌రెడ్డి, రైతు, నాగులాపల్లి

అనువు గాని చోట విజయం



సముద్ర తీరం సమీపంలో అనువుగాని చోట అరుదైన రకాల పండ్ల తోటల పెంపకంతో సమీర్‌రెడ్డి విజయం సాధించారు. ఎప్పటికప్పుడు మా శాఖ నుంచి సూచనలు సలహాలు పాటిస్తున్నారు. తోటలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పెట్టుబడి ఎక్కువే అయినా మంచి ఆదాయాన్ని అర్జించే అవకాశాలు ఉన్నాయి. డ్రిప్ ఇరిగేషన్, సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల ఎక్కువ దిగుబడి వచ్చే వీలు ఉంది.

శైలజ,
ఉద్యాన శాఖ అధికారి, పిఠాపురం.

పవన్ తీరుతో జనసేనకు అడియాసే

ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

పిఠాపురం: పార్టీని తాకట్టు పెట్టిన చరిత్ర జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కే చెందుతుందని ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు విమర్శించారు. ఆయన శనివారం పిఠాపురం పాదగయ క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు అరెస్టుపై పుత్రుడి కంటే దత్త పుత్రుడు ఎక్కువగా స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు కోసం పవన్ రోడ్డుపై దొర్లడం ఆయన అభిమానులకు చిరాకు కలిగించిందన్నారు. ఈ తీరును ఆయన అభిమానులు చీదరించుకుంటున్నారన్నారు. దీంతో ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ఆశలు అడియాసగా మిగిలిపోయే పరిస్థితి ఎదురయ్యిందన్నారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని టీడీపీ నేతలు గోల చేస్తున్నారు.. న్యాయస్థానం ఆయనపై నమోదు చేసిన కేసు సక్రమమని నిర్ధారించి జైలుకు పంపించాయన్నారు. సీఐడీ వద్ద ఆధారాలుండటంతో ఆయన పీఏ విదేశాలకు పారిపోయారన్నారు. అవినీతికి పాల్పడినందునే బెయిల్‌కి దరఖాస్తు చేయడం లేదన్నారు. చంద్రబాబు ఇన్నాళ్లు జైలులో ఉండడానికి ఇదే కారణమన్నారు. అవినీతికి రక్షణగా 17ఏ నిలవదన్నారు. గత కేసులు ఇది రుజువు చేస్తున్నాయన్నారు. తొలుత ఆయన పాదగయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పాదగయ ట్రస్టుబోర్డు చైర్మన్ ఆగంటి ప్రభాకరరావు, ఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పాదగయలో కొమ్మినేని శ్రీనివాసరావుకు స్వామి వారి ప్రసాదాలు అందజేస్తున్న ట్రస్టు బోర్డు చైర్మన్ ప్రభాకరరావు

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

కాకినాడ క్రైం: కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ కృతిక శుక్ల, ఎంపీ వంగా గీత, ఎంఎల్ఏలు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, పెండెం దొరబాబు, కురసాల కన్నబాబు, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఏపిస్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల త్యాగాలను కొనియాడారు. సమాజానికి పోలీసులు అందిస్తున్న సేవలు కీర్తిస్తూ వారి కుటుంబసభ్యులతో మమేకమయ్యారు. వ్యక్తిగతంగా పలురిస్తూ సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కొత్త తరం పోలీసులు అమర వీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. అమర వీరుల కుటుంబాలకు పండ్లు ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం స్మృతి పెరేడ్‌ను నిర్వహించారు. అమర వీరుల త్యాగాలను కీర్తిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎస్పి కార్యాలయం నుంచి భానుగుడి వరకు ర్యాలీగా వెళుతూ నినాదాలు చేశారు. అనంతరం భానుగుడి కూడలిలో మానవహారంగా ఏర్పడి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ర్యాలీలో హోంగార్డులు, కానిస్టేబుళ్లు సహా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ కృతిక శుక్ల, ఎస్పి సతీష్‌కుమార్, ఎంపి గీత, ఎంఎల్ఏలు ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి, పెండెం దొరబాబు, కురసాల కన్నబాబు, ఎంఎల్‌సీ కర్రి పద్మశ్రీ, దవులూరి దొరబాబు తదితరులు

అమరులైన పోలీసులకు నివాళులు

కాకినాడ రూరల్: అమరులైన పోలీసు సోదరులను స్మరించుకోవడం మన కర్తవ్యమని ఏపీఎస్పీ 3వ బెటాలియన్ కమాండెంట్ సీహెచ్.విజయరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలోని ఏపీఎస్పీ బెటాలియన్‌లో శనివారం పోలీసు అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దేశంలో ఈ ఏడాది అమరులైన పోలీసు వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ ఎల్ అర్జునరావు చదివి వినిపించారు. వారికి బెటాలియన్ సిబ్బంది నివాళులర్పించారు. ఏపీఎస్పీలోని అమరవీరుల స్థూపం వద్ద కమాండెంట్ విజయరావు, సిబ్బంది నివాళులర్పించి, విధి నిర్వహణలో వారి సేవలను గుర్తు చేసుకున్నారు. బెటాలియన్ అమరులైన 16మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. వారి బాగోగుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు రత్నేష్ కుమార్, అడిషనల్ డీఎం అండ్ హెచ్‌ఓ రమేష్, రోటరీ క్లబ్ మెడికల్ ఆఫీసరు కె.కామరాజు, యూనిట్ డాక్టరు రాఘవేంద్రరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు రాంప్రసాద్, ఆర్‌ఐలు సురేష్‌బాబు, అజయ్‌కుమార్, గణేష్, సతీష్, రఘు, రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరికి భక్తుల తాకిడి

అన్నవరం: ఆశ్వయుజ శుద్ధి సప్తమి శనివారం పర్వదినానికి దసరా సెలవులు కూడా తోడవడంతో రత్నగిరి సత్యదేవుని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సుమారు 40 వేల మంది సత్యదేవుని దర్శించారు. స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పట్టింది. స్వామివారి వ్రతాలు 2,500 జరిగాయి. సత్యదేవుని దర్శించిన భక్తులు సప్తగోకులంలో గోవులకు ప్రదక్షిణ చేశారు. రావిచెట్టు వద్ద దీపాలు వెలిగించి ప్రదక్షిణ చేశారు.

ఐదు వేల మంది భక్తులకు అన్నదాన పథకంలో ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.40 లక్షలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు దేవస్థానంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆది, సోమ, మంగళ, దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి (తగులు మిగులు) పర్వదినాలు కావడంతో సత్యదేవుని దర్శించేందుకు భారీగా భక్తులు తరలివస్తారనే అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



సత్యదేవుని దర్శించేందుకు క్యూలో నిల్చున్న భక్తులు

ఐదుగురు సచివాలయ సెక్రటరీల సస్పెన్షన్

రాజమహేంద్రవరం సిటీ: విధులకు గైర్హాజరైన ఐదుగురు సచివాలయ అడ్మిన్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఆధునీకరించిన కంబాల చెరువు పర్యవేక్షణ కోసం శుక్రవారం షిఫ్టుకు ఇద్దరు చొప్పున మూడు షిఫ్టుల్లో ఆరుగురు అడ్మిన్ సెక్రటరీలను నియమించారు. అయితే వీరిలో ఒక్కరూ మాత్రమే హాజరై మిగిలిన ఐదుగురూ గైర్హాజరయ్యారు.

దీంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినా సమాధానం చెప్పక పోవడంతో శనివారం సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే శనివారం కంబాలచెరువు పర్యవేక్షణకు నియమించిన ఆరుగురు సెక్రటరీలు విధులకు హాజరు కాలేదు. సెక్రటరీ పరిధిలోకి రాని పనులు తమతో చేయిస్తున్నారని, దానిలో భాగంగా తమ తోటి సెక్రటరీలను అకారణంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మిగిలిన 48 మంది సెక్రటరీలు సచివాలయాలకు విధులకు హాజరు కాకుండా కార్పొరేషన్ కార్యాలయంలో నిరసన చేపట్టారు. ఈ విషయంపై అదనపు కమిషనర్ సత్యవేణిని వివరణ కోరగా ప్రభుత్వ ఆదాయ వనరులు చేకూర్చడంతో భాగమైన పనులను విస్మరించడం నేరమని, ఆ విధంగా విధులకు హాజరు కాని వారికి నిబంధనల ప్రకారం చర్యలు తప్పవన్నారు. దానిలో భాగంగా సచివాలయానికి వెళ్లని 26 మంది, సచివాలయానికి వెళ్లి వేలిముద్ర వేసి, విధులుకు హాజరు కాని 22 మంది.. మొత్తం 48 మందికి కమిషనర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సోమవారం ఉదయానికి వారు సమాధానం పక్షంతో క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు.

BFO 2023 BEST FESTIVAL OFFERS సాక్షి

దసరా వ్యాపారం అదిరింది

- సాధారణ రోజుల్లో నెలకు రూ.10 కోట్ల మేర వస్త్ర వ్యాపారం
- ప్రస్తుతం రూ.15 కోట్లు పైగా అమ్మకాలు
- బంగారానిదీ అదే బాట
- నెలకు రూ.15 కోట్ల వరకూ సాధారణ విక్రయాలు
- ఈ సీజన్‌లో రూ.25 కోట్లు పైనే..
- వ్యాపారుల ఆనందహేల

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): దసరా వ్యాపారం అదిరింది.. మూడు పువ్వులు - ఆరు కాయలు అన్నట్టు మార్కెట్ ఫుల్ జోష్ మీదుంది.. దుస్తులు, బంగారం, వివిధ గృహోపకరణాలు, ద్విచక్ర వాహనాలు, కార్లు.. ఇలా ఒకటనేమిటి.. అన్ని రకాల వస్తువులను కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తూండటంతో వ్యాపార సంస్థలు కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా గృహోపకరణాల షాపులు మరింత రద్దీగా కనిపిస్తున్నాయి. దసరా సందర్భంగా టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు వంటి వాటి అమ్మకాలపై ఆయా సంస్థలు భారీ డిస్కౌంట్ ఆఫర్లు ఇస్తున్నాయి. దీంతో ఆయా వస్తువుల కొనుగోళ్లకు వినియోగదారులు క్యూ కడుతున్నారు. గతంలో కరోనా కారణంగా వ్యాపారం లేక చాలా మంది సిబ్బందిని సైతం తగ్గించుకున్నారు. ప్రస్తుతం వ్యాపారం బాగా సాగుతూండటంతో పాత వారితో పాటు కొత్తగా కూడా సిబ్బందిని నియమించుకుంటున్నామని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

- కాకినాడ నగరంలో చిన్నాపెద్దా కలిపి 150కి పైగా వస్త్ర దుకాణాలున్నాయి. మెయిన్ రోడ్డుతో పాటు, జ్యోతుల మార్కెట్, దేవాలయం వీధిలో పలు వస్త్ర దుకాణాలున్నాయి. దసరా సందర్భంగా అమ్మవారికి సమర్పించే చీరలతో పాటు కొత్త చీరలు, దుస్తుల కొనుగోళ్లకు ప్రజలు అధికంగా వస్తూండటంతో వస్త్ర వ్యాపారం జోరుగా సాగుతోంది. నగరంలోని చిన్న దుకాణ యజమానులుకు అంత వ్యాపారం లేకున్నా, పెద్ద వస్త్ర దుకాణాల్లో ఆఫర్లకు వినియోగదారులు అధికంగా ఆకర్షితులై కొత్త దుస్తులు కొనుగోలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో నెలకు రూ.10 కోట్ల వ్యాపారం చేయడం గగనమయ్యేది. ప్రస్తుతం ఈ షాపుల్లో నెలకు రూ.15 కోట్లు పైగా వ్యాపారం జరిగిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.
- దసరా పండగను పురస్కరించుకుని కాకినాడ నగరంలోని పలు బంగారు ఆభరణాల దుకాణాలు ఆఫర్లతో ఆకట్టుకుంటున్నాయి. ప్రతి గ్రాము బంగారం కొనుగోలుపై రూ.120 వరకూ తగ్గింపు ఇస్తున్నారు. వజ్రాల కొనుగోలుపై 20 శాతం, జెమ్ స్టోన్ జ్యూయలరీపై గ్రాముకు రూ.280 వరకూ తగ్గింపు వంటి ఆఫర్లతో కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు. మామూలు రోజుల్లో నెలకు రూ.15 కోట్ల వరకూ బంగారం వ్యాపారం జరిగేది. ప్రస్తుత పండగ వేళ అది రూ.10 కోట్లు పెరిగి ఏకంగా రూ.25 కోట్లకు ఎగబాకింది.
- ద్విచక్ర వాహనాల అమ్మకాల జోరు పెరిగింది. ప్రతి ద్విచక్ర వాహనం కొనుగోలుపై రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకూ రాయితీ ఇస్తూండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారి సంఖ్య పెరిగింది. దీంతో ద్విచక్ర వాహనాలు విక్రయించే వ్యాపారుల ఆనందానికి అవధుల్లేకుండా పోతోంది.
- గృహోపకరణాలైన టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లపై కూడా పలు వ్యాపార సంస్థలు ప్రత్యేక డిస్కౌంట్లు ఇస్తున్నాయి. పలు రకాల వస్తువుల కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్, వడ్డీ లేకుండా నెలనెలా వాయిదాల పద్ధతిలో చెల్లించే వెసులుబాటు కల్పించాయి. దీంతో కాకినాడ మెయిన్ రోడ్డులోని పలు గృహోపకరణాల షాపులు కిటకిటలాడుతున్నాయి.



కాకినాడలోని ఒక బంగారం షాపులో బంగారు వస్తువులు కొనుగోలు చేస్తున్న మహిళలు

వ్యాపారం కాస్త పెరిగింది



మామూలు రోజుల్లో బంగారం కొనుగోలు చేసేవారు చాలా తక్కువగా ఉంటారు. దసరా సందర్భంగా ఎంతో కొంత బంగారం కొనుగోలు చేస్తే మంచిదని నమ్ముతారు. దీంతో బంగారం వ్యాపారం కాస్త పెరిగింది.

– అనిశెట్టి రామకృష్ణ, కాకినాడ వెండి, బంగారం, డైమండ్స్ సంఘం అధ్యక్షుడు, ఏపీ బులియన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ

కొనుగోళ్లకు బాగానే వస్తున్నారు



దసరా సందర్భంగా ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు కొనుగోలు చేసేందుకు వినియోగదారులు బాగానే వస్తున్నారు. నగరంలోని పలు పెద్ద షోరూములు, ఆన్‌లైన్ షాపింగ్ కారణంగా లాభాలు పెద్దగా రావడం లేదు. అయితే, వ్యాపారం బాగానే సాగుతోంది. దసరా సందర్భంగా పలు ఆఫర్లు కూడా ఇస్తున్నాం.

– పవన్ కుమార్, పవన్ కంప్యూటర్స్ అధినేత

రాజ్ జ్యూయలరీ మాల్‌లో తరుగు అతి తక్కువ

దసరా, దీపావళి సందర్భంగా రాజ్ జ్యూయలరీ మాల్‌లో అన్ని బంగారు ఆభరణాలు అతి తక్కువ తరుగులో లభిస్తాయి. ఒకసారి మా షోరూముకు వచ్చి వాస్తవం చెక్ చేసుకోవచ్చు. వెండి వస్తువులపై ఎటువంటి తరుగూ లేదు. కిష్న డైమండ్స్ ఎంఆర్‌పీకే అమ్ముతున్నాం. 11 నెలల పొదుపు పథకంలో 11 నెలలు చెల్లిస్తే 12వ వాయిదాను బోనస్ రూపంలో చెల్లిస్తాం. 12 నెలల నెలవారీ పొదుపు పథకంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తే తరుగు, మజూరీ ఉండవు. నాణ్యతలో రాజీ పడకపోవడం మా ప్రత్యేకత.

– విక్రమ్ జైన్, మేనేజింగ్ పార్టనర్, రాజ్ జ్యూయలరీ మాల్, దేవాలయం వీధి, కాకినాడ

చందన బ్రదర్స్‌లో దసరా ఉత్సవ్ సేల్

కాకినాడ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌లో దసరా ఉత్సవ్ సేల్ నిర్వహిస్తున్నాం. వస్త్రాలు, రెడీమేడ్ దుస్తుల కొనుగోలుపై గిఫ్ట్ కూపన్లు పొందవచ్చు. 1+1, 1+ 2 కాంబో ఆఫర్లు ఉన్నాయి. నల్లపూసల చైన్లపై 5.5 శాతం, ఇయర్ రింగ్స్‌పై 6.95 శాతం మాత్రమే తరుగు ఉంటుంది. వెండి ఆభరణాలపై తరుగు, మజూరీ చార్జీలు లేవు.

– ఎ.మల్లిబాబు, అధినేత, చందన బ్రదర్స్ షాపింగ్ మాల్, కాకినాడ

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLES FOR SALE

■ టాటా 2518, 2020/2021 మోడల్ ఎసి కంటెయినర్ లారీలు అమ్మబడును. సంప్రదించండి. ఫోన్: 93921 21613 / 93462 22352 [B-786410]

Education

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2222]

Real Estate

REAL ESTATE

■ కాకినాడ, భానుగుడి, 80 అ॥లు మిలట్రి రోడ్డులో దక్షిణం, స్మార్టిసిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు, శ్రీరామ్ నగర్, శ్రీనగర్, మాధవనగర్‌లలో కలవు. P.A. స్వామి. ✆ : 98481 07949. [R-121]

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెదకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

FLAT FOR SALE

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

■ 30 లక్షలకే పూర్తి ఫైనాన్స్‌తో పెద్దపురం సుధ కాలనీలో 3BH, 1200 Sft కారు పార్కింగ్‌తో వివరాలకు సంప్రదించండి: 9440303936. [C-1187942]

■ కలెక్టర్ ఆఫీస్‌కి 1 కి.మీ. 4 లైన్కి సమీపంలో న్యూ 1st ఫ్లోర్ 2 BHK (1170 Sft), 5th ఫ్లోర్ 2 BHK (1100 Sft), సౌత్ ఫేస్ ఫ్లాట్స్ @ లంక నారాయణ పాత్రుడు రెసిడెన్సీ, ఇంద్రపాలెం, కాకినాడ. రెడీ టూ ఆక్యుపై. కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, R.O వాటర్. బ్యాంకు లోన్ సౌకర్యం. ఫోన్ : 96423 22333 [V-2194]

BUILDING FOR SALE

■ కాకినాడ సర్పవరంనగర్ గురుమూర్తి వారి వీధి డోర్ నెం.66-2-7/A SouthEastCorner ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 195 చ॥గ. పి.దుర్గాప్రసాద్ 9948445622, 9885765395 [C-1187934]

LAND FOR SALE

■ కాకినాడ తూరంగి బైపాస్ రోడ్‌లో కొవ్వూరు వద్ద NH-216 కి ఇరుప్రక్కల 7 ఎకరాలు, 2 ఎకరాలు వరి భూమి అమ్మకమునకు కలదు. ✆ : 92461 99099 [R-156]

■ సామర్లకోట RAK సిరామిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ఏడిబి రోడ్ నుండి 2వ బిట్ 5.21 ఎకరాల భూమి (జగ్గమ్మ గారి పేట నందు) అమ్మకమునకు కలదు. ✆ : 92461 99099 [R-165]

■ కాజులూరు మండలం, తనుకువాడ గ్రామంలో రోడ్డుకు చేర్చి 2 ఎకరాలు పంట పొలం అమ్మకమునకు కలదు. సంప్ర: 9701379170, 9491438548 [G-7755]

■ కృష్ణాజిల్లా, హంసలదీవి గ్రామంలో చేప లు, రొయ్యల చెరువులకు అనుకూలమైన 5 & 20 ఎకరాల మాగాణి భూమి అమ్మకమునకు కలదు. ✆ 99590 60109, 97013 66275 [B-1210037]

SITE FOR SALE

■ కాకినాడ, రామేశ్వరం నందు ఈస్ట్ ఫేసింగ్ 280 చ॥గ॥ ల ఇంటి స్థలం అమ్మబడును. సంప్రదించండి. ✆ : 83280 42022, 86392 14152 [R-15648]

■ RJY, లాలాచెరువు, జంక్షన్ దగ్గర, హోటల్ మేనక గార్డెన్స్ తరువాత వీధిలో హంసేస్ డెంటల్ హాస్పిటల్‌కి హైవే రోడ్‌కి మధ్యలో 200 గజాల W/F స్థలం అమ్మకానికి కలదు. (No Brokers) ✆ : 70937 67291, 81216 00573 [R-937]

■ గజం 12,500/-లకే కాకినాడలో గుడా లే అవుట్ స్థలములు అమ్మబడును. (రామేశ్వరం – కొత్తూరు) సంప్రదించండి. ✆ : 99593 12379 [1171780]

LEASE

■ రాజమండ్రి ఏరియాలో Banquet Halls, Multi Cuisine Restaurant కలిగిన Hotel లీజుకు కావలెను. సంప్ర: Y.Sita Ram. Ph: 7842314025 [HA-12501]

SALE / RENT

■ RJY, దానవాయిపేట, Opp. కర్ణాటక బ్యాంక్, SBI బ్యాంక్ పైన సాకేత్ భవన్ నందు 3rd ఫ్లోర్‌లో 3 BHK, 1500 Sft., S/F కమర్షియల్‌గా ఫర్నిచర్‌తో అద్దెకు / అమ్మకం. ✆ : 95735 31999, 94912 62444 [R-4668]

LEASE / SALE

■ కాకినాడ, రాయల్ పార్క్ హోటల్ దగ్గర, సినిమా రోడ్, వల్లభాయ్ వీధి, G+2 బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 1400sft, W/F రోడ్, (27x63 కొలతలు), సెల్లార్ పార్కింగ్, 10kw పవర్ సప్లై, 22.5T బ్లూ స్టార్ సెంట్రల్ AC plant, వాటర్ బోర్, కమర్షియల్ పర్పస్ కు అద్దెకు / అమ్మకం కలదు. 8309889965 [G-7783]

PLOT FOR SALE

■ RJY, బొమ్మూరు, శివాలయం దగ్గర RUDA Layout లో 150 Sq. yds. (27x50) తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. Contact ✆ : 83746 44449 [R-6257]

కాకినాడ, తూరంగి సూర్యానగర్‌లో 150 గ॥లలో బిల్డింగ్, వెంకట్‌నగర్‌లో స్థలం, పండూరు - చిత్రాడ హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ స్థలం అమ్మకం. నో బ్రోకర్స్ ప్లీజ్ ✆ : 95500 58067 [R-171]

■ నిడదవోలు సంజీవయ్య నగర్, రోడ్ నెం. 3లో పడమర ఫేసింగ్‌తో 220 చ.గ.లు ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ ✆ 73820 13156 [B-430]

■ కాకినాడ ఈస్ట్ పాయింట్ కాలనీనందు (సురేష్ నగర్, శశికాంత్ నగర్‌ల నుండి VS Lakshmi College కి గల 100 Feet రోడ్‌కు) తూర్పు వైపు 33 అడుగుల సి.సి రోడ్ ఆనుకుని నూతనంగా నిర్మించిన పార్క్ ఎదురుగా, ఆదిత్య నర్సింగ్ కాలేజీకి ముందు సౌత్ ఫేసింగ్ 266.66 చ॥గ॥ల చొప్పున 5 స్థలములు అమ్మకమునకు కలవు. ✆ : 92461 99099 [R-164]

TO-LET

■ రాజమండ్రి, కొంతమూరు హైవేకి దగ్గరలో 2000 గజాలు స్థలంలో 40x80 షెడ్డు 3Phase కరెంటుతో అద్దెకు కలదు. ఫ్యాక్టరీ, & ఇతర వ్యాపారాలకు ఉపయోగపడును. 7989947724, 9397904569 [C-1187933]

■ అద్దెకొరకు : రాజమండ్రి వెంకటేశ్వరనగర్ త్రిమూర్తి ఎన్‌క్లేవ్‌లో 1st Floor లో సెమి ఫర్నిష్డ్ 3 BHK Flat అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ : 79037 57988 [R-6252]

తోట అమ్మకం

■ అమలాపురం దగ్గర్లో అయినవిల్లి మండలం, పొట్టిలంకలో 10 ఎకరాల కొబ్బరితోట, రెండు త్రీ కరెంటు మోటార్స్‌తో పూర్తి ఆదాయం ఇచ్చే కొబ్బరితోట అమ్మకానికి కలదు. ✆ : 94401 02441, 89048 53787, 86395 94688 [R-1171022]

Services

BUSINESS OFFER

■ Swastika Services Pvt. Ltd. కంపెనీ లో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul: 10th Class, మంచి జీతం+ Incentives. సంప్ర: 8267820117. [T-1200098]

■ మహిళలకు ఒక అవకాశం : వ్యాపారంలో రాణించాలి అనుకుంటున్నారా ? మీ వ్యాపారం మరింత లాభాసాటికి పెట్టుబడి అవసరమా ? మమ్మల్ని సంప్రదించండి.. మీ వ్యాపార భాగస్వామిగా ఉంటూ మీకు అవసరం అయిన పెట్టుబడి మేమే ఇస్తాము. షరతులు వర్తిస్తాయి. ఫోన్ : 95355 24005 [V-11216]

MARRIAGE BUREAU

■ శ్రీ సూర్యమ్యారేజ్ బ్యూరో అన్నికులముల వారికి వివాహ సంబంధములు చూడబడును. ఆఫీసు: టి.నగర్, కోటిపల్లి బస్టాండ్ దగ్గర, రాజమండ్రి ఆదివారం బయోడేటా ఫ్రీగా తీసుకోబడును. ✆ : 78930 55317 [R-6256]

వధువు కావలెను

■ SC మాల & CHRISTAN / గవర్నమెంట్ జాబ్ M.Pharmacy, D.E.D. 35 సం॥లు (5.8) వరుడుకి తగిన గవర్నమెంట్ జాబ్ వధువు కావలెను. Direct 8790135437 [P-772923]

VASTU

■ మీ ఇంటి సమస్య ఏదైనా ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు తొలగించాలన్నా, ఇళ్ళు, Flats, స్థలాలు, లే అవుట్స్ వేగంగా అమ్ముడు కావాలన్నా, నిలిచిపోయిన వ్యాపారాలు కొనసాగించాలన్నా, ఉప్పునీరు లభించే చోటు, మంచినీరు సైంటిఫిక్ వాస్తుతో పరిష్కారం ఇవ్వగలం. ఫోన్ : 95507 25011 [V-797433]

Wanted

■ రాజమండ్రి, టి.నగర్ & ఆల్కాట్‌గార్డెన్స్‌లో ఉన్న ప్రముఖ మిల్క్ డైరీ షాప్ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. Qly : 10th, Age : 18 నుండి 25 సం॥. సెల్ : 92465 50443 [R-1151362]

■ రాజమండ్రి - దానవాయిపేటలో HDFC బ్యాంకు దగ్గరగా గల మా సంస్థనందు పని చేయుటకు 10th ఆపై విద్యార్హత గల స్త్రీ/పు కావలెను. ఇంటర్వ్యూకై సంప్ర॥ ✆ : 93989 88851 & 8297857267 [R-124]

■ సిద్ధార్థ చిల్డ్రన్స్ క్లినిక్ నందు NICU లో పనిచేయుటకు ANM/GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు కావలెను. కాకినాడ. సెల్ : 94406 94269 [R-166]

■ బజాజ్ లైఫ్ : కాకినాడలో నియామకాలు, అర్హత: డిగ్రీ. వయస్సు : 30-45 Yrs. ప్రైవేట్ స్కూల్ టీచర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అవకాశం కలదు. ✆ : 92466 00234 [R-159]

■ Experienced, Qualified Teachers to teach LKG, UKG & 4th Class All Subjects. Sadhana High School, Tilak St., Kakinada ✆ : 98482 26333 [R-172]

■ కాకినాడలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్‌లు, జీతం 12 వేలు, రాజమండ్రిలో సెక్యూరిటీ గార్డులు, జీతం 10 వేలు, డ్యూటీ 9 గంటలు. ✆ 83747 78269 [B-462]

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-447]

■ మా ఆఫీసు ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్ వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన ఆదాయం పొందండి. సంప్ర: 9177736926 [G-490]

■ SL హోం కేర్ సైజాగ్ & Hydఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర24గం.ఉండి పనిచేయుటకునర్సులు,కేర్‌టేకర్లు(స్త్రీ/పు)కావలెను. ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240. [T-1959]

■ వంట, ఇంటిపనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788395]

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214 [B-1068134]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ ఇంట్లోనే వుంటూ ఇద్దరు వృద్ధ స్త్రీలకు వంటకి మరియు కేర్ టేకర్ పనికి బ్రాహ్మణ స్త్రీ కావలెను సంప్రదించండి. ఫోన్ : 040-23731024, 9347531024 [H-193259]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకుExp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25,000/-వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882/ 9963489661 [HA-750]

■ కస్టమర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15000-40000/-, ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-751]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18K. Ph: 9848571888 / 9640400073 [HA-723]

■ శ్రీ సాయి ప్రియ వేయింగ్ మిషన్స్ శ్రీ సూర్య మ్యారేజ్ బ్యూరోలో ఫీల్డ్ వర్క్ చేయుటకు RJY జగ్గంపేట, W.G.Dt.,- భద్రాచలం- M/F - కావలెను. Contact ✆ : 78930 55317 [R-6258]

■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ Hyd శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధుల సేవకు వంట, ఇంటిపని, బేబికేర్ వర్కర్స్ కావలెను. జీతం : 16 వేలు, భోజనం+వసతి ఉచితం, ఏజెంట్ల కమీషన్ 5000/-. ఫోన్: 8985115277, 8520921099 [H-793512]

■ సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు ఏరియాలలో బజాజ్ ఫైనాన్స్ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ కావలెను. పిఠాపురం ఏరియాలో పని చేయుటకు కలెక్షన్ మేనేజర్ (On Roll) కావలెను. ✆ : 98486 55151 [R-1171247]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.